శ్రీరస్తు

పంచపక్షి

# కేరళ ప్రశ్న శాస్త్రము

రచయిత

శ్రీ వడ్డాది వీర్రాజు



ప్రకాశకులు

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్

26, రామానుజ అయ్యర్ వీధి, చెన్నై - 600 021

8, హస్తినాపురం కాలనీ (దక్షిణం), వైశాలీ నగర్ పోస్టు

నాగార్జున సాగర్ రోడ్డు, హైదరాబాదు - 500 079



Rs. 20.00

## గోచారరత్నాకరము

### రచయిత : వడ్డాది వీర్రాజు

చారవశంబున గ్రహములు ద్వాదశస్థానములందు సంచరించునప్పుడు ఏయే నక్షత్రముగలవారికి ఏయే ఫలితములు కలుగునో తెలుసుకొను విధానములు ఈ గ్రంథములో విపులముగ తెలుపబడినది. ఈ గ్రంథముద్వారా గ్రహశాంతులు, నక్షత్రశాంతులతోబాటు ప్రతివారును దిన, మాస, సంవత్సర ఫలములను సులభముగ తెలుసుకొనవచ్చును.

ధర రూ. 30/- పోస్టేజీ ప్రత్యేకము

## పుట్టుమచ్చల శాస్త్రము

### రచయిత : వడ్డాది వీర్రాజు

పుట్టుమచ్చలులేని మనుష్యులుండరు. శరీరముమీద ఏ చోట పుట్టుమచ్చయున్న ఏమి ఫలితము కలుగునో యీ గ్రంథములో విపులముగ వ్రాయబడినది. మహర్షులచే వ్రాయబడిన అనేక గ్రంథములను పరిశీలించి వ్రాయబడిన యీ గ్రంథముద్వారా జీవితమునందు కలుగు శుభాశుభములను తెలుసుకొనవచ్చును.

ధర రూ. 16/- పోస్టేజీ ప్రత్యేకము

## వావిళ్ల హస్తరేఖాశాస్త్రము

### రచయిత : వడ్డాది వీర్రాజు

అరచేతి యందలి రేఖలు దైవకల్పితములే గానీ వేరుకావు. జ్యోతిష్కుల అవసరములేకనే మీ హస్తమునందలి రేఖలనుబట్టి మీ భవిష్యత్తును మీరే సులభముగ తెలుసుకొనుటతోబాటు ఇతరులకుకూడా చూచి చెప్పవచ్చును. అరచేతి యందుండు సమస్తరేఖలకు ఫలితములు తెలుపబడినది. ధనము, ఆయుర్దాయము, యోగకాలములు, సంతానము, లాటరీ, భూ, గృహసంపాదన మున్నగు సమస్త విషయములు సులభముగ తెలుసుకొను విధానములు యీ గ్రంథమునందు వ్రాయబడియున్నది.

ధర రూ. 24/- పోస్టేజీ ప్రత్యేకము

శ్రీరస్తు

# పంచపక్షి

# కేరళ ప్రశ్న శాస్త్రము

రచయిత:

శ్రీ వడ్డాది వీర్రాజు

వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్

26, రామానుజ అయ్యర్ వీధి, చెన్నై - 600 021

వారిచే ప్రకటితము

నెం.152 హస్తినాపురం కాలనీ (దక్షిణం)

నాగార్జునసాగర్ రోడ్డు, హైదరాబాదు-500 074

పునర్ముద్రణ: 1000 Copies (2000)

Printed and Published by

ALLADI SWAMINATHAN

Advocate & Managing Trustee

V.V.S. Public Trust

For V. Ramaswamy Sastrulu & Sons

26, Ramanuja Iyer Street, Chennai - 600 021.

Phone: 5951378

Regional Office. 152 Hasthinapuram South Colony

Nagarjunasagar Road, L.B Nagar P.O.

Hyderabad - 500 074.



...ng by:

Alladi Graphics

152, Hasthinapuram South Colony

Nagarjunasagar Road, L.B. Nagar P.O.

# పీ ఠి క

మహర్షులు జ్యోతిషశాస్త్రమును 1. సిద్ధాంతభాగము, 2. ముహూర్తభాగము, 3. జాతకభాగము, 4. ప్రశ్నభాగము, 5. శాంతి భాగము అని ఐదువిధములుగ విభజించిరి.

జ్యోతిషములో నాల్గవదగు ప్రశ్నభాగము అనేకుల వలన అనేక గ్రంథములుగా వ్రాయబడినది.

ఈ శాస్త్రమును అనేక తాళపత్ర గ్రంథములనుండియు ముద్రితాముద్రిత గ్రంథములనుండియు సేకరించి సకలజనోపయుక్తముగ వ్రాసియుంటిని.

మనపూర్వులు మనదేశమునందలి విజ్ఞానమును పెంపొందింపదలచి సమస్త విషయములను శాస్త్రరూపములో తెలిపియున్నారు. ఈ పంచపక్షి ప్రశ్నశాస్త్రము పూర్వము సర్వజనులచేత తరచుగా వాడబడుచుండెడిది. ఈ శాస్త్రమునందు మనపూర్వులు విశేషనమ్మకమును కలిగియుండెడివారు.

ఆధునిక విద్యాభ్యాసనాపరులు నేడు యిట్టి శాస్త్రముల ప్రాముఖ్యమును గుర్తించి దీనియుపయోగమును గుర్తింతురను భావముతో నే నీ గ్రంథమును వ్రాసితిని.

విద్వజ్జన విధేయుడు

వడ్డాది వీరరాజు

# విషయసూచిక

విషయము | పుట

విషయము పుట

విషయము పుట

విషయము పుట



## ప్రశ్నభావ ఫలితములు

విషయము



## వివిధ ప్రశ్నలు



******

శ్రీ ర స్తు

# పంచపక్షి
# కేరళ ప్రశ్న శాస్త్రము

****

శ్లో. శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజం,
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే.

శ్రీజగదీశ్వరునిచే యేర్పరుపబడిన ఉపవేదములలో నొకటగు జ్యోతిషశాస్త్రమునందు అనేకములగు ప్రశ్న శాస్త్రములున్నను సులభముగ ప్రతివారికి దెలియగల శాస్త్రము లేనందున, నీ పంచపక్షి కేరళప్రశ్నశాస్త్రమును పరమేశ్వరుడు పార్వతీదేవికి ఉపదేశించెను. దానిని శుక్రా చార్యులు, అగస్త్యమహాఋషి, రోమకమహాఋషి మున్నగు వారు సవిస్తరముగ వ్రాసిరి. వాటిని పరిశీలనచేసి, పండితపామరులందరు సులభముగ తెలుసుకొనునట్లు పెద్దలకటాక్షమున రచించినాడను.

## సంజ్ఞాధ్యాయము

జన్మనక్షత్రము తెలియనివారు నామనక్షత్రమునుబట్టి పక్షులను తెలుసుకొనవలయును. జన్మనక్షత్రము తెలియని వారికి నామనక్షత్రము ప్రధానము. నామనక్షత్రమనగా, వారియొక్క పేరునందలి మొదటి అక్షర మేనక్షత్రమగునో ఆ నక్షత్రముయొక్క పక్షియే వాని పక్షియగును. పేరు నందలి స్వరమునకు యేపక్షిఅగునో అదే వానిపక్షి. ఆ పక్షుల ననుసరించి ఫలములు తెలుసుకొనవలయును.

ప్రతిదినమును సూర్యోదయము మొదలు మరునాడు సూర్యోదయమువరకు పంచపక్షులు సంచరించును. ఏ ఘడియయందు అతనియొక్క పక్షి యే అవస్థలోనుండునో ఆ అవస్థయే తనకు కలుగును. ఒక్కొక్కపక్షి ప్రతిదినమును పగటివేళ 6 ఘడియలును, రాత్రివేళ 6 ఘడియలును సంచరించును.

ప్రతివారమందును, ప్రతిపక్షమందును, పక్షుల యొక్కయు, ఆ పక్షుల కాలముయొక్కయు, అవస్థల యొక్కయు ఫలితమంతయు, శుక్ల, కృష్ణపక్ష దివారాత్ర చక్రములను శుక్ల, కృష్ణపక్ష నిర్జీవచక్రములను చూచినచో తెలుసుకొనవచ్చును.

## పక్షుల పేర్లు - వాటిరంగులు

1. డేగ, 2. గూబ, 3. కాకి, 4. కోడి, 5. నెమలి. ఇవి పక్షులపేర్లు. డేగ తెలుపుగను, గూబ పసుపుగను, కాకి ఎరుపుగను, కోడి శ్యామలముగను, నెమలి నీలముగను యుండును.

## పక్షుల స్వరసంజ్ఞలు

అ-డేగ, ఇ-గూబ, ఉ-కాకి, ఎ-కోడి, ఒ-నెమలి. ఈ అయిదు సంజ్ఞలు పక్షుల యధిపతులుగ నేర్పరచిరి.

## వ్యంజన సంజ్ఞలు

అకారము డేగ కనుక, దానికి క, ఛ, భ, డ, వ, ధ యను వ్యంజనములును, ఇకారము గూబ గనుక దానికి శ, మ, ధ, స, ఖ, జ, యనునవియు, ఉకారము కాకి గనుక దానికి ప, య, ఝ, ష, గ, త యనునవియు, ఏకారము కోడి గనుక ఫ, ఘ, ట, ఠ, ధ, స, యనునవియు, ఓకారము నెమలి గావున దానికి ర, ద, హ, బ, ల, చ యనునవియు, శ్లోకముయొక్క పాదముల చివర నున్న నా, భా, జా, రీ, పూ యను నక్షరములు నంద, భద్ర, జయా, రిక్త, పూర్ణయను సంజ్ఞలుగను గుర్తింపవలయును.

## మరియొక విధానము

అ-డేగకు, ఇ-గూబకు, ఉ-కాకికి, ఎ-కోడికి, ఒ-నెమలికి మరియు వాక్యములయొక్క ఆద్యక్షరములకెల్ల నేజాతి పక్షి యగుచున్నదో వాటి వివరము, యీ క్రింద తెలుపబడెను.

| పక్షి పేరు | వాక్యమునందలి మొదటి అక్షరము |
|---|---|
| డేగ | అ క చ ట త ప మ య ర వ<br>ఆ కా చా టా తా పా మా యా రా వా |
| గూబ | ఇ కి చి టి తి పి మి యి రి వి<br>ఈ కీ చీ టీ తీ పీ మీ యీ రీ వీ |
| కాకి | ఉ కు చు టు తు పు ము యు రు వు<br>ఊ కూ చూ టూ తూ పూ మూ యూ రూ వూ |
| కోడి | ఎ కె చె టె తె పె మె యె రె వె<br>ఏ కే చే టే తే పే మే యే రే వే |
| నెమలి | ఒ కొ చొ టొ తొ పొ మొ యొ రొ వొ<br>ఓ కో చో టో తో పో మో యో రో వో |

ఈ విధముగ మిగిలిన హల్లులమీదనుండు స్వరములను తెలుసుకొనవలయును. ఐకారము కోడియనియు, ఔకారము నెమలి యనియు వాడుచున్నారు.

జన్మనక్షత్రమువలనగాని, నామనక్షత్రములవలనగాని నామాద్యక్షరముమీది స్వరమువలనగాని వారివారి పక్షులను ఆయాపక్షములలో తెలుసుకొనువిధానము యీక్రింద తెలుపబడెను.

## శుక్లపక్షమున పక్షుల నక్షత్రములు

అశ్విని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర - యీ అయిదు నక్షత్రములు డేగకు చెల్లును.

ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, మఖ, పూర్వ ఫల్గుని - యీ ఆరు నక్షత్రములు గూబకు చెల్లును.

ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ - యీ అయిదు నక్షత్రములు కాకికి చెల్లును.

అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ - యీ అయిదునక్షత్రములు కోడికి చెల్లును.

శ్రవణం, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరా భాద్ర, రేవతి - యీ ఆరు నక్షత్రములు నెమలికి చెల్లును.

****

## కృష్ణపక్షపక్షుల నక్షత్రములు

ఆశ్వని, భరణి, కృత్తిక, రోహిణి, మృగశిర నెమలికి చెల్లును.

ఆరుద్ర, పునర్వసు, పుష్యమి, ఆశ్లేష, పుబ్బ కోడికి చెల్లును.

ఉత్తర, హస్త, చిత్త, స్వాతి, విశాఖ కాకికి చెల్లును.

అనూరాధ, జ్యేష్ఠ, మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ గూబకు చెల్లును.

శ్రవణం, ధనిష్ఠ, శతభిషము, పూర్వాభాద్ర, ఉత్తరాభాద్ర డేగకు చెల్లును.

| శుక్లపక్షతిథులు | కృష్ణపక్షతిథులు |
|---|---|
| శుద్ధపాడ్యమి - డేగ | బహుళపాడ్యమి - నెమలి |
| విదియ - గూబ | విదియ - కోడి |
| తదియ - కాకి | తదియ - కాకి |
| చవితి - కోడి | చవితి - గూబ |
| పంచమి - నెమలి | పంచమి - డేగ |
| షష్ఠి - డేగ | షష్ఠి - నెమలి |
| సప్తమి - గూబ | సప్తమి - కోడి |

## పంచపక్షి తిథి ప్రాశస్త్యము .

| శుక్లపక్షతిథులు | కృష్ణపక్షతిథులు |
| --- | --- |
| అష్టమి - కాకి | అష్టమి - కాకి |
| నవమి - కోడి | నవమి - గూబ |
| దశమి - నెమలి | దశమి - డేగ |
| ఏకాదశి - డేగ | ఏకాదశి - నెమలి |
| ద్వాదశి - గూబ | ద్వాదశి - కోడి |
| త్రయోదశి - కాకి | త్రయోదశి - కాకి |
| చతుర్దశి - కోడి | చతుర్దశి - గూబ |
| పూర్ణిమ - నెమలి | అమావాస్య - డేగ |

| శుక్లపక్షవారపక్షులు | | కృష్ణపక్షవారపక్షులు | |
| --- | --- | --- | --- |
| ఆది. మంగ. శుక్రవారములు | డేగ | [illegible]. [illegible]. [illegible]వారములు | డేగ |
| [illegible] | గూబ | [illegible]. [illegible]. గురువారములు | గూబ |
| [illegible]వారములు | - కాకి | [illegible]. [illegible]. [illegible]వారములు | కాకి |
| [illegible]. [illegible]ములు | - కోడి | ఆది. శుక్రవారములు | - కోడి |
| [illegible]. గురువారములు | - నెమలి | [illegible] | - నెమలి |

••••

ఆరూఢమున కుపయోగమగు శుక్లపక్ష పక్షిచక్రము

| పక్షి పేరు | రంగు | కులము | అధిదేవత | దిక్కు | మూలిక | శత్రువులు | మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| దేగ | పసుపు | బ్రహ్మ | అగ్ని | తూర్పు | తరుగుకూరవేరు | కాకి-కోడి | నెమలి-గూబ |
| గూబ | తెలుపు | వైశ్య | వాయువు | దక్షిణము | చిట్టికూరవేరు | నెమలి-కోడి | దేగ-కాకి |
| కాకి | ఎరుపు | క్షత్రియ | పృథివి | పడమర | గలిజేరువేరు | దేగ-నెమలి | గూబ-కోడి |
| కోడి | పచ్చ | శూద్ర | అప్పు | ఉత్తరము | తగిరసవేరు | దేగ-గూబ | కాకి-నెమలి |
| నెమలి | నలుపు | చండాల | అకాశము | మధ్య | నల్లనారాయణవేరు | కాకి-గూబ | దేగ-కోడి |

శుక్లపక్ష పక్షిసంచార దిక్చ్రక్రము

కోడి, ఉత్తరము — మధ్య నెమలి — గూబ, దక్షిణము

కాకి పడమర

## ఆరూఢమున కుపయోగమగు కృష్ణపక్ష పక్షిచక్రము

| పక్షి పేరు | రంగు | కులము | అధిదేవత | దిక్కు | మూలిక | శత్రువులు | మిత్రులు |
|---|---|---|---|---|---|---|---|
| డేగ | నలుపు | బ్రహ్మ | పృథివి | తూర్పు | కుక్కఅవాలచెట్టువేరు | కోడి-గూబ | కాకి-నెమలి |
| గూబ | ఎరుపు | క్షత్రియ | అప్పు | ఉత్తరము | తరుగుకూరవేరు | డేగ-నెమలి | కాకి-కోడి |
| కాకి | పసుపు | వైశ్య | తేజస్సు | దక్షిణము | నీలివేరు | నెమలి-కోడి | డేగ-గూబ |
| కోడి | తెలుపు | శూద్ర | వాయువు | మధ్య | కుప్పెంటవేరు | కాకి-డేగ | నెమలి-గూబ |
| నెమలి | పచ్చ | చండాల | ఆకాశము | పడమర | పులిచెంచలివేరు | గూబ-కాకి | డేగ-కోడి |

## కృష్ణపక్ష పక్షిసంచార దిక్క్రమము

డేగ - తూర్పు

గూబ, ఉత్తరము — మధ్య కోడి — కాకి, దక్షిణము

నెమలి పడమర

## కాలనిరూపణ

దిన ప్రమాణము 30 ఘడియలను 5భాగములు చేయగా భాగమునకు 6 ఘడియలు వచ్చును. పక్షులు 5 దింటికి 6 రేపి ఘడియలు చెల్లును. అనగా శుక్ల కృష్ణపక్షము లొక్కొక్కదానియందు 15 తిథులనియు, దినములు 7-కి వారము 1టి యనియు, దినము 1కి పగలు ఘడియలు 30 యనియు, రాత్రి ఘడియలు 30 యనియు, 6 ఘడియలు ఒక ఝాము యనియు యీశాస్త్రమునందు వాడబడుచున్నది.

### ఆరూఢమున కుపయోగమగు శుక్ల, కృష్ణపక్షములయొక్క పక్షిచక్రము

| పక్షి | పక్షి అక్షరము | జాతి | గ్రహము | దేవత | ఆకారము | ధాతు మూలము | పాదము | రుచి | వృక్షము | లోహము | కాలము | స్థితి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| డేగ | అ | పురుష | గురు | బ్రహ్మ | గుండ్రము | మూలము | ద్వి పాదం | కారము | పాల | బంగారు | భవిష్య త్కాలము | నిలువ-బడెను |
| గూబ | ఇ | స్త్రీ | శుక్ర | ఇంద్ర | పంచ కోణం | జీవము | చతు ష్పాదం | తీపు | బొద్దుగ | వెండి | త్రికా లము | స్థలము-విడిచెను |
| కాకి | ఉ | పురుష | కుజ | విష్ణు | షట్కోణం | ధాతు | బహు పాదం | వగరు | మద్ది | రాగి | భవిష్య త్కాలము | వచ్చు-చున్నాడు |
| కోడి | ఎ | స్త్రీ | చంద్ర | ఈశ్వర | చతు ష్కోణం | ధాతు మూలము | ఏక పాదం | పులుపు | మొల్ల | కంచు | భూత కాలం | దూరిలోకి-వచ్చెను |
| నెమలి | ఓ | నపుంసక | శివ | సదాశివ | త్రికోణం | ధాతుజీవము | బహు పాదం | చేదు- | కలువ | ఇనుము | త్రికాలము | తర్వలో-వచ్చును |

## పంచపక్షుల స్థితులు

భోజనము, గమనము, రాజ్యము, నిద్ర, మరణము పంచపక్షులస్థితులు ఆయావారములలో వేరువేరుగ మారు చుండును. గనుక వాటిని చక్రములందు చూచి తెలుసు కొనవలయును.

మరియు శుక్లపక్షములో పగలు (హరీనుకేతో) ఆది, మంగళవారములలో (అ)కారాదిగను, సోమ బుధవారముల యందు (ఇ)కారాదిగను, గురువారమున (ఉ)కారాదిగను, శుక్రవారమున (ఎ)కారాదిగను, శనివారము (ఒ)కారాదిగను;

శుక్లపక్షరాత్రియందు (ముయోశికేమ) అనగా ఆది, మంగళవారములలో (ఉ)కారాదిగను, సోమ బుధవారము లలో (ఒ)కారాదిగను, గురువారమున (ఇ)కారాదిగను, శుక్ర వారమున (ఎ)కారాదిగను, శనివారమున (అ)కారాదిగను ఆయాపక్షి అక్షరములు వరుసగా యీ క్రింది విధముగ సంచరించును.

కృష్ణపక్షము పగలు (శేముషీప్రభో) అనగా ఎ, ఉ, ఇ, అ, ఒ ప్రకారమునను కృష్ణపక్షము రాత్రియందు (గుణిగమే) అనగా ఉ, ఇ, అ, ఒ, ఎ ప్రకారమునను పైన చెప్పిన విధముగ పక్షులు సంచరించును. కృష్ణపక్షమున శని సోమవారములు సమానములుగ యుండును.

వీటి వివరణమును పంచపక్షులు ఏకచక్రమునందు సులభముగ తెలుసుకొనవచ్చును.

## శుక్లపక్షపువారములలో పక్షుల సంచారము

| | | |
|---|---|---|
| ఆది మంగళవారములలో | - | డేగ |
| సోమ బుధవారములలో | - | గూబ |
| గురువారమున | - | కాకి |
| శుక్రవారమున | - | కోడి |
| శనివారమున | - | నెమలి |

## కృష్ణపక్షపువారములలో పక్షుల సంచారము

| | | |
|---|---|---|
| ఆది మంగళవారములు | - | కోడి |
| సోమ శనివారములు | - | నెమలి |
| బుధవారమున | - | కాకి |
| గురువారమున | - | గూబ |
| శుక్రవారమున | | డేగ |

## శుక్లపక్షపంచపక్షుల సంచారస్థల ఫలములు

శుక్ల భోజనఫలము:- శుభము, పోయినవారు వత్తురు, విచారము పోవును, క్షేమము కలుగును, వర్షించును, చోర భయములేదు, పంటలు బాగుగ పండును, వ్యాధి తగ్గును,

కన్య లభించును, గర్భము చలనములేక ప్రసవమగును, జయము కలుగును, వ్యాపారమున లాభము కలుగును.

శుక్ల గమనఫలము:- ప్రయాణము చేయరాదు, పంట బాగుగ ఫలించదు, స్త్రీకొరకు ప్రయత్నించినను లాభము లేదు, సంపద లభించదు, మధ్యమఫలముగా యుండును.

శుక్ల రాజ్యఫలము:- రాజమూలమున ధనలాభము కలుగును, కర్మపరిహారమగును, జయము కలుగును, కానుకలు . వచ్చును, వ్యాధి తగ్గును, భయములేదు, పోయిన ధనము లభించును, నష్టములేదు, కార్యఫలము కలుగును. మరియు కొందరికి • భోజన రాజ్యఫలములు సమత్వముగ నుండును.

శుక్ల నిద్రఫలము:- వ్యాధి తగ్గును, వెళ్లినవారు రారు, ఫలములేదు, సంపద కలుగదు, కీడు కలుగును, వర్షము రాదు, పంటలు ఫలించవు. మనస్సు స్థిరముగ యుండదు.

శుక్ల మరణఫలము:- మరణవార్త వినబడును, మరణము కలుగును, వ్యాధి తగ్గదు, తలచినకార్యము చెడిపోవును, పెట్టిన సొమ్ము కనబడదు, ఉన్నచోటు తప్పిపోవును, బంధువులును, భార్యా పుత్రాదులును నిందింతురు, నష్టము కలుగును.

కొందరు నిద్రామరణములకు ఫలము ఒకేవిధముగ చెప్పుదురు.

## కృష్ణపక్షమున పంచపక్షుల సంచారస్థల ఫలము

కృష్ణ భోజనఫలము:- కలహములేదు, లాభము కలుగును, వ్యాధి తగ్గును, బాగుగ వర్షము పడును, ప్రయాణము జరుగదు, ధరలు హెచ్చును.

కొందరు శుక్లపక్షముయొక్క ఫలములు ఏకరీతియనియే చెప్పెదరు.

కృష్ణ గమనఫలము:- యుద్ధమున జయము కలుగును, వ్యాధి తగ్గును, భయములేదు, శుభము కలుగును, వర్షము పడును, దేశాంతరమేగినవారు వత్తురు, శుభము కలుగును.

కృష్ణ రాజ్యఫలము:- జయము కలుగును, సౌఖ్యము కలదు, ప్రయాణముచేసిన లాభము కలుగును, వర్షము స్వల్పముగ పడును, కలహము కలుగదు. యుద్ధమున జయము కలుగును. లాభము కలుగును, భయములేదు, కార్యమునందు జయముకలిగి శుభము కలుగును.

కృష్ణ నిద్రఫలము:- ఉన్నరోగమేగాక యితర రోగములు కూడ సంభవించును, వర్షములేదు, చెడ్డఫలముచేకూరును, విచారము అధికమగును, కర్మ సంభవించును.

కృష్ణ మరణఫలము:- నష్టము కలుగును, కలహము వచ్చును. వ్యాకులము కలుగును, మంచి కార్యములు చెడ్డవిగా మారును, వ్యాధిగానున్నవారు మరణింతురు.

## శుక్లపక్షవారములయొక్క పంచపక్షి స్థూలచక్రము

పక్షులస్థితులు ఆయావారములలో నాయార్ఝాములలో సంచరించు విధమును నీచక్రములయందు చూచి తెలుసుకొనవలయును. ఈ స్థూలచక్రభుక్తు లన్నిటికిని దినమొకటికి అయిదుజాములుగను, జాము ఒకటికి ఆరుఘడియలుగను భాగించుకొనవలయును.

### శుక్లపక్షమున పగటియందు పక్షి స్థితులు

శ్లో. భోజనం గమనం రాజ్యం నిద్రామరణమేవ చ,

### శుక్లపక్షమున రాత్రియందు పక్షి స్థితులు

శ్లో. భోజనం రాజసం మృత్యుర్గమనం సుప్తిరేవ చ,

### కృష్ణపక్షమున పగటియందు పక్షి స్థితులు

శ్లో. భోజనం మరణం నిద్రారాజ్యాంగమనమేవ చ,

### కృష్ణపక్షమున రాత్రియందు పక్షి స్థితులు

శ్లో. భోజనం సుప్తిగమనం మరణం రాజ్యమేవ చ,

## శుక్లపక్షము ఆది, మంగళవార పగలుచక్రము

### వాక్యము (హరి సుకేతో)

| పక్షులు | డేగ | గూబ | కాకి | కోడి | నెమలి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 3 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 4 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 5 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |

## శుక్లపక్షము ఆది, మంగళవార రాత్రి చక్రము

### వాక్యము (ధేనువిక్రయౌ)

| పక్షులు | కాకి | గూబ | డేగ | నెమలి | కోడి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| 2 | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| 3 | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| 4 | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| 5 | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |

## శుక్ల పక్ష సోమవార, బుధవార పగటిచక్రము

## వాక్యము (విష్ణు దేవోహం)

| పక్షులు | గూబ | కాకి | కోడి | నెమలి | డేగ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 3 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 4 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 5 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |

## శుక్లపక్ష సోమ, బుధవార రాత్రిచక్రము

## వాక్యము (ధేను విక్రయా)

| పక్షులు | కోడి | కాకి | గూబ | డేగ | నెమలి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| 2 | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| 3 | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| 4 | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| 5 | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |

## శుక్లపక్ష గురువార పగటి చక్రము

### వాక్యము (ఉపేంద్రాహరి)

| పక్షులు | కాకి | కోడి | నెమలి | డేగ | గూబ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 3 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 4 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 5 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |

## శుక్లపక్ష గురువార రాత్రిచక్రము

### వాక్యము (గోధేనువిప్రాః)

| పక్షులు | నెమలి | కోడి | కాకి | గూబ | డేగ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| 2 | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| 3 | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| 4 | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| 5 | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |

## శుక్లపక్ష శుక్రవార పగటిచక్రము

## వాక్యము (ఏకోవావిభు)

| పక్షులు | కోడి | నెమలి | డేగ | గూబ | కాకి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 3 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 4 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 5 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |

## శుక్లపక్ష శుక్రవార రాత్రి చక్రము

## వాక్యము (నయోశేముషీ)

| పక్షులు | డేగ | నెమలి | కోడి | కాకి | గూబ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| 2 | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| 3 | మర | గమ. | నిద్ర | భోజ | రాజ్య |
| 4 | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| 5 | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |

## శుక్లపక్ష శనివార పగటిచక్రము

### వాక్యము (ఓషధిగుణైః)

| పక్షులు<br>జాములు | నెమలి | డేగ | గూబ | కాకి | కోడి |
|---|---|---|---|---|---|
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 3 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 4 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 5 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |

## శుక్లపక్ష శనివార రాత్రిచక్రము

### వాక్యము (విహారోధేనుః)

| పక్షులు<br>జాములు | గూబ | డేగ | నెమలి | కోడి | కాకి |
|---|---|---|---|---|---|
| 1 | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| 2 | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| 3 | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| 4 | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| 5 | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |

## శుక్లపక్ష ఆది, మంగళవార పగటిచక్రము

## వాక్యము (దేవగురోధీః)

| పక్షులు | కోడి | డేగ | కాకి | నెమలి | గూబ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 3 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 4 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 5 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |

## శుక్లపక్ష ఆది, మంగళవార రాత్రి చక్రము

## వాక్యము (హరే గురోక్తః)

| పక్షులు | డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 3 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 4 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 5 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |

## కృష్ణపక్ష సోమ, శనివార పగటిచక్రము

## వాక్యము (జ్యోతిష్నికేవాస్తు:)

| పక్షులు | నెమలి | గూబ | కోడి | డేగ | కాకి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 3 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 4 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 5 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |

## కృష్ణపక్ష సోమ, శనివారముల రాత్రి చక్రము

## వాక్యము (దేశికోసురా:)

| పక్షులు | కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 3 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 4 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 5 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |

## కృష్ణపక్ష బుధవార పగటిచక్రము

## వాక్యము (గురోవిధేయః)

| పక్షులు | కాకి | నెమలి | గూబ | కోడి | డేగ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 3 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 4 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 5 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |

## కృష్ణపక్ష బుధవార రాత్రిచక్రము

## వాక్యము (విష్ణోర్మ్మరారేః)

| పక్షులు | గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 3 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 4 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 5 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |

## కృష్ణపక్ష గురువార పగటిచక్రము

### వాక్యము (విశేషగుణోః)

| పక్షులు | గూబ | కోడి | డేగ | కాకి | నెమలి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 3 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 4 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 5 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |

## కృష్ణపక్ష గురువార రాత్రిచక్రము

### (వాక్యము సుజనైర్విభోః)

| పక్షులు | కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 3 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 4 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 5 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |

## కృష్ణపక్ష శుక్రవార పగటిచక్రము

## వాక్యము (సగుణోన్వితేః)

| పక్షులు | డేగ | కాకి | నెమలి | గూబ | కోడి |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 3 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 4 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| 5 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |

## కృష్ణపక్ష శుక్రవార రాత్రిచక్రము

## వార్యము (సోముఖవైరిః)

| పక్షులు | నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
|---|---|---|---|---|---|
| జాములు | | | | | |
| 1 | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| 2 | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| 3 | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| 4 | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| 5 | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |

శుక్లపక్షము పగలు ఏడువారములయొక్క పంచపక్షిస్థితి నిరూపణ ఏకచక్రము26

| వారములు | పంచ పక్షులు | 1 జాము | 2 జాము | 3 జాము | 4 జాము | 5 జాము |
|---|---|---|---|---|---|---|
| ఆది మంగ | డేగ | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| | గూబ | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| | కాకి | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| | కోడి | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| | నెమలి | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| సోమ బుధ | గూబ | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| | కాకి | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| | కోడి | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| | నెమలి | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| | డేగ | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| గురు | కాకి | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| | కోడి | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| | నెమలి | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| | డేగ | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| | గూబ | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| శుక్ర | కోడి | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| | నెమలి | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| | డేగ | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| | గూబ | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| | కాకి | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |
| శని | నెమలి | భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
| | డేగ | గమ | రాజ్య | నిద్ర | మర | భోజ |
| | గూబ | రాజ్య | నిద్ర | మర | భోజ | గమ |
| | కాకి | నిద్ర | మర | భోజ | గమ | రాజ్య |
| | కోడి | మర | భోజ | గమ | రాజ్య | నిద్ర |

| వార ములు | పంచ పక్షులు | 1 జాము | 2 జాము | 3 జాము | 4 జాము | 5 జాము |
|---|---|---|---|---|---|---|
| ఆది మంగ | డేగ | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| | గూబ | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| | కాకి | భోజ్య | రాజ్య | మర | గమ | నిద్ర |
| | కోడి | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |
| | నెమలి | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| సోమ బుధ | గూబ | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| | కాకి | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| | కోడి | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| | నెమలి | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |
| | డేగ | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| గురు | కాకి | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| | కోడి | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| | నెమలి | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| | డేగ | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |
| | గూబ | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| శుక్ర | కోడి | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| | నెమలి | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| | డేగ | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| | గూబ | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |
| | కాకి | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |
| శని | నెమలి | మర | గమ | నిద్ర | భోజ | రాజ్య |
| | డేగ | రాజ్య | మర | గమ | నిద్ర | భోజ |
| | గూబ | భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
| | కాకి | నిద్ర | భోజ | రాజ్య | మర | గమ |
| | కోడి | గమ | నిద్ర | భోజ | రాజ్య | మర |

కృష్ణపక్షము పగలు ఏడువారములయొక్క పంచపక్షిస్థితి నిరూపణ ఏకచక్రము28

| వార ములు | పంచ పక్షులు | 1 జాము | 2 జాము | 3 జాము | 4 జాము | 5 జాము |
|---|---|---|---|---|---|---|
| ఆది మంగ | కోడి | భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
| | కాకి | రాజ్య | గమ | భోజ | మర | నిద్ర |
| | గూబ | మర | నిద్ర | రాజ్య | గమ | భోజ |
| | రేగ | గమ | భోజ | మర | నిద్ర | రాజ్య |
| | నెమలి | నిద్ర | రాజ్య | గమ | భోజ | మర |
| సోమ శని | నెమలి | భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
| | కోడి | రాజ్య | గమ | భోజ | మర | నిద్ర |
| | కాకి | మర | నిద్ర | రాజ్య | గమ | భోజ |
| | గూబ | గమ | భోజ | మర | నిద్ర | రాజ్య |
| | రేగ | నిద్ర | రాజ్య | గమ | భోజ | మర |
| బుధ | కాకి | భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
| | గూబ | రాజ్య | గమ | భోజ | మర | నిద్ర |
| | రేగ | మర | నిద్ర | రాజ్య | గమ | భోజ |
| | నెమలి | గమ | భోజ | మర | నిద్ర | రాజ్య |
| | కోడి | నిద్ర | రాజ్య | గమ | భోజ | మర |
| గురు | గూబ | భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
| | రేగ | రాజ్య | గమ | భోజ | మర | నిద్ర |
| | నెమలి | గమ | నిద్ర | రాజ్య | గమ | భోజ |
| | కోడి | మర | భోజ | మర | నిద్ర | రాజ్య |
| | కాకి | నిద్ర | రాజ్య | గమ | భోజ | మర |
| శుక్ర | రేగ | భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
| | నెమలి | రాజ్య | గమ | భోజ | మర | నిద్ర |
| | కోడి | గమ | నిద్ర | రాజ్య | గమ | భోజ |
| | కాకి | మర | భోజ | మర | నిద్ర | రాజ్య |
| | గూబ | నిద్ర | రాజ్య | గమ | భోజ | మర |

కృష్ణపక్షము రాత్రి ఏడువారములయొక్క పంచపక్షిస్థితి నిరూపణ ఏకచక్రము 29

| వారములు | పంచపక్షులు | 1 జాము | 2 జాము | 3 జాము | 4 జాము | 5 జాము |
|---|---|---|---|---|---|---|
| ఆది మంగ | కోడి | గమ | మర | రాజ్య | భోజ | నిద్ర |
| | కాకి | మర | రాజ్య | భోజ | నిద్ర | గమ |
| | గూబ | రాజ్య | భోజ | నిద్ర | గమ | మర |
| | డేగ | భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
| | నెమలి | నిద్ర | గమ | మర | రాజ్య | భోజ |
| సోమ శని | గూబ | గమ | మర | రాజ్య | భోజ | నిద్ర |
| | డేగ | మర | రాజ్య | భోజ | నిద్ర | గమ |
| | నెమలి | రాజ్య | భోజ | నిద్ర | గమ | మర |
| | కోడి | భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
| | కాకి | నిద్ర | గమ | మర | రాజ్య | భోజ |
| బుధ | నెమలి | గమ | మర | రాజ్య | భోజ | నిద్ర |
| | కోడి | మర | రాజ్య | భోజ | నిద్ర | గమ |
| | కాకి | రాజ్య | భోజ | నిద్ర | గమ | మర |
| | గూబ | భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
| | డేగ | నిద్ర | గమ | మర | రాజ్య | భోజ |
| గురు | డేగ | గమ | మర | రాజ్య | భోజ | నిద్ర |
| | నెమలి | మర | రాజ్య | భోజ | నిద్ర | గమ |
| | కోడి | రాజ్య | భోజ | నిద్ర | గమ | మర |
| | కాకి | భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
| | గూబ | నిద్ర | గమ | మర | రాజ్య | భోజ |
| శుక్ర | కాకి | గమ | మర | రాజ్య | భోజ | నిద్ర |
| | గూబ | మర | రాజ్య | భోజ | నిద్ర | గమ |
| | డేగ | రాజ్య | భోజ | నిద్ర | గమ | మర |
| | నెమలి | భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
| | కోడి | నిద్ర | గమ | మర | రాజ్య | భోజ |

ఈ పంచపక్షులకు కొన్నిదినములందు జీవమే లేక యుండును. ఆ దినములలో ఆ పక్షులు మంచి స్థితిలో నుండినను నిష్ఫలమని నెరుంగవలయును.

## నిర్జీవ పక్షిచక్రము

| పక్షులు | వారములు | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| | ఆది | సోమ | మంగళ | బుధ | గురు | శుక్ర | శని |
| శుక్ల పక్షము | ఇ గూబ | ఉ కాకి | ఎ కోడి | ఒ నెమలి | అ డేగ | ఇ గూబ | అ డేగ |
| కృష్ణ పక్షము | ఉ కాకి | ఒ నెమలి | అ డేగ | ఒ నెమలి | ఎ కోడి | ఒ నెమలి | ఎ కోడి |

పై చక్రములో తెలుపబడిన రీతిగ శుక్ల కృష్ణపక్షములలో ఆయావారములలో ఆయాపక్షులు నిర్జీవముగనుండును. కనుక ఆ వారపక్షి రాజ్యభోజనసమయములలోనుండినను బలములేదు. ఆ వారములందు ఆ పక్షి మరణావస్థ యందుండగా నెట్టి కార్యముగాని ఎటువంటివారికిని జయము కలుగదు.

ప్రశ్నభాగమునకు తగిన శుక్లపక్ష కృష్ణపక్షముల అంగపక్షుల విధానము :-

అకారశబ్దము పేరు మొదటగలవానికి శిరస్సు, గూబ, చేతులు, కాకి, దేహము, కోడి, రెండువైపులు - నెమలి, కాళ్లు, డేగ. (ఉదాహరణము :- రాము డనగా అకారము)

ఇకారశబ్దము పేరు మొదటగలవానికి శిరస్సు - కాకి, చేతులు - కోడి, దేహము - నెమలి. యిరువైపుల - డేగ, కాళ్లు - గూబ. (ఉద్దాహరణము:- శ్రీపతి అనగా ఇకారము)

ఉకారశబ్దము పేరు మొదటగలవానికి శిరస్సు - కోడి, చేతులు - నెమలి, దేహము - డేగ. ఇరుప్రక్కలు - గూబ, కాళ్లు - కాకి. (ఉదా:- దేవరాజు యనగా ఎకారము).

ఒకారశబ్దము పేరు మొదటగలవానికి శిరస్సు - డేగ, చేతులు - గూబ, దేహము - కాకి, యిరుప్రక్కలు - కోడి, కాళ్లు - నెమలి. (ఉదా:- దొరసామయ్య అనగా ఒకారము). ఇరుప్రక్కలనగా రొమ్ము, వీపు వీటికికూడా అన్వయించు కొనవలయును.

## అంగపక్షుల నిరూపణ (దేవరాజు అనగా ఏకారము) చక్రము

| అకారశబ్దము పేరు మొదటగలవానికి | | ఇకారశబ్దము పేరు మొదటగలవానికి | | ఉకారశబ్దము పేరు మొదటగలవానికి | | ఏకారశబ్దము పేరు మొదటగలవానికి | | ఒకారశబ్దము పేరు మొదటగలవానికి | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పక్షులు | అంగములు | పక్షులు | అంగములు | పక్షులు | అంగములు | పక్షులు | అంగములు | పక్షులు | అంగములు |
| గూబ | శిరస్సు | కాకి | శిరస్సు | కోడి | శిరస్సు | నెమలి | శిరస్సు | డేగ | శిరస్సు |
| కాకి | చేతులు | కోడి | చేతులు | నెమలి | చేతులు | డేగ | చేతులు | గూబ | చేతులు |
| కోడి | దేహము | నెమలి | దేహము | డేగ | దేహము | గూబ | దేహము | కాకి | దేహము |
| నెమలి | ప్రక్కలు | డేగ | ప్రక్కలు | గూబ | ప్రక్కలు | కాకి | ప్రక్కలు | కోడి | ప్రక్కలు |
| డేగ | కాళ్లు | గూబ | కాళ్లు | కాకి | కాళ్లు | కోడి | కాళ్లు | నెమలి | కాళ్లు |

## ప్రశ్నలకు జవాబుచెప్పువారు తెలుసుకొనువిషయములు

ప్రశ్నలకు ఫలితములుచెప్పు పండితుడు ప్రశ్నయడుగు వానిపక్షి ఆదినమున ఏ వేళలో ఏ స్థితిలో ఏ దిక్కులో నున్నదో తెలుసుకొని ఎదుటివాని నామాది అక్షరపక్షివలన గాని లేక నక్షత్రపక్షివలనగాని ఆ పక్షియొక్క స్థితిగతులను బాగుగ చూచి ఆ పక్షములో ఆయావారములలో ఆయా వేళల గలుగు ఫలమును చెప్పవలయును. పంచపక్షుల ఫలములెల్లను స్థూలముగ నారేసిఘడియలు చొప్పున తెలుపబడియున్నవి. ఇవి మొత్తముమీద ఆరేసిఘడియలుగ ఒక్కొక్కపక్షి పంచరించు చుండినను యీ ఆరు ఘడియలు లోపల నేడుపక్షులును అంతరముగ సంచరించును. స్థూలముగ తెలుపబడిన ఆరుఘడియల లోపల జరుగు పంచపక్షులయొక్క సూక్ష్మఫలమును యీక్రింద వివరించ బడు స్థితులవలన తెలుసుకొనవలయును.

## శుక్లపక్షము పగలు పంచపక్షుల స్థితులయొక్క అంతర్భాగకాల ఘడియల వివరము

ఒకపక్షియొక్క దశాకాలము ఆరుఘడియలు. అందు పగటియందు భోజనకాలము ఘడియ ౧౪ గమనకాలము ఘడియ౧ , రాజ్యకాలము ఘడియలు౨ , నిద్రకాలము ఘడియ౪, మరణకాలము ఘడియ౪, అంతఃఘడియలు ౬

శుక్లపక్షము రాత్రి:- భోజనకాలము ఘడియ-౧, గమనకాలము ఘడియ-౧, రాజ్యకాలము ఘడియ-౧, నిద్రకాలము ఘడియ-౧, మరణకాలము ఘడియ ౧౪ . మొత్తము ఘడియలు ౬ .

## కృష్ణపక్షము పగలు పంచపక్షులస్థితులయొక్క అంతర్భాగ ఘడియల నిరూపణ

కృష్ణపక్షము పగలు :- భోజనకాలము ఘడియలు-౨ గమనకాలము ఘడియలు-౪ రాజ్యకాలము ఘడియలు-౪ నిద్రకాలము ఘడియలు-౪ మరణకాలము ఘడియలు - ౧ మొత్తము ఘడియలు ౬.

కృష్ణపక్షము రాత్రి :- భోజనకాలము ఘడియలు-౧౪ గమనకాలము ఘడియలు-౧౪ రాజ్యకాలము ఘడియలు-౪ నిద్రకాలము ఘడియలు-౪ మరణకాలము ఘడియలు- ౧ మొత్తము ఘడియలు ౬.

ఈ క్రిందవేయబడిన అంతర్భూత పంచపక్షులయొక్క చక్రములు కొందరికి సులభముగ బోధపడదు. కనుక శుక్లపక్ష ఆది, మంగళవారచక్రములలో తెలుపబడిన విషయములను యిక్కడ బోధపడునట్లు తెలుపుచున్నాను.

శుక్లపక్షము ఆది, మంగళవారములు రెంటింటియందును ఒకేరీతిగ పక్షులు సంచరించుచుండుటనుబట్టి ఒకే చక్రము వలన పక్షులస్థితులను తెలుపబడుచున్నది. ఆది, మంగళ వారములలో మొదటిజాము ఆరుఘడియలలోపల డేగకు ౧౪ ఘడియ భోజనకాలము, గూబకు ౧ ఘడియ గమన కాలము, కాకికి ౨ ఘడియలు రాజ్యకాలము, కోడికి ౪ - ఘడియలు నిద్రకాలము, నెమలికి ౪ -ఘడియ మరణ కాలము.

రెండవజాము ఆరుఘడియలలోపల నెమలికి ౧౪ - ఘడియ భోజనకాలము, డేగకు ౧ ఘడియ గ్రమనకాలము, గూబకు ౨ ఘడియలు రాజ్యకాలము, కాకికి ౪ -ఘడియ నిద్ర కాలము, కోడికి ౪ -ఘడియ మరణకాలము.

ఈ విధముగ మిగిలినవన్నియు ఆయావార చక్రముల వలన చూచి సులభముగ తెలుసుకొనవలయును.

## అంతర్భాగరీత్యా శుక్ల కృష్ణపక్ష అక్షరపక్షులు

శుక్లపక్షమున అకారము ---- డేగ
" ఇకారము ---- గూబ
" ఉకారము ---- కాకి
" ఎకారము ---- కోడి
" ఒకారము ---- నెమలి

కృష్ణపక్షమునందు అకారము ---- కోడి
" ఇకారము ---- డేగ
" ఉకారము ---- గూబ
" ఎకారము ---- నెమలి
" ఒకారము ---- కాకి

ఈ విధముగ యీ అంతర్భాగపక్షిశాస్త్రకారకుడగు రోమకఋషి అభిప్రాయము. కొందరు శుక్లపక్షము యొక్క అక్షరములనే కృష్ణపక్షమునకుకూడ ఉపాయోగించుచున్నారు. అయినను అంతర్భాగమునకు మాత్రము యీ విధముగనే రెండుపక్షములకును వేరువేరు అక్షరములను ఉపయోగించవలయును.

## శుక్లపక్షము పగలు ఆది, మంగళవార పంచపక్షి అంతర్భాగచక్రము

| భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
|---|---|---|---|---|
| ౧౪ | ౧౧ | ౨ | ౫ | ౪ |
| డేగ | గూబ | కాకి | కోడి | నెమలి |
| నెమలి | డేగ | గూబ | కాకి | కోడి |
| కోడి | నెమలి | డేగ | గూబ | కాకి |
| కాకి | కోడి | నెమలి | డేగ | గూబ |
| గూబ | కాకి | కోడి | నెమలి | డేగ |

## శుక్లపక్షము రాత్రి ఆది, మంగళవార పంచపక్షి అంతర్భాగచక్రము

| భోజ | రాజ్య | గమ | మర | నిద్ర |
|---|---|---|---|---|
| ౧౹ | ౧ | ౧౫ | ౧౹ | ౧ |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |

## శుక్లపక్షము పగలు సోమ, బుధవార పంచపక్షి అంతర్భాగచక్రము

| భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
|---|---|---|---|---|
| ౧౫ | ౧౹ | ౩ | ౻ | ౫ |
| గూబ | కాకి | కోడి | నెమలి | డేగ |
| డేగ | గూబ | కాకి | కోడి | నెమలి |
| నెమలి | డేగ | గూబ | కాకి | కోడి |
| కోడి | నెమలి | డేగ | గూబ | కాకి |
| కాకి | కోడి | నెమలి | డేగ | గూబ |

## శుక్లపక్షము రాత్రి సోమ, బుధవార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
|---|---|---|---|---|
| ౧౧ | ౧ | ౧౫ | ౧౧ | ౧ |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |

## శుక్లపక్షము పగలు గురువార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
|---|---|---|---|---|
| ౧౫ | ౧౧ | ౨ | ౪ | ౫ |
| కాకి | కోడి | నెమలి | డేగ | గూబ |
| గూబ | కాకి | కోడి | నెమలి | డేగ |
| డేగ | గూబ | కాకి | కోడి | నెమలి |
| నెమలి | డేగ | గూబ | కాకి | కోడి |
| కోడి | నెమలి | డేగ | గూబ | కాకి |

## శుక్లపక్షము రాత్రి గురువార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
|---|---|---|---|---|
| ౧౹ | ౧ | ౧౪ | ౧౹ | ౧ |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |

## శుక్లపక్షము పగలు శుక్రవార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | గమ | రాజ్య | నిద్ర | మర |
|---|---|---|---|---|
| ౧ | ౧౹ | ౨ | ౫ | ౪ |
| కోడి | నెమలి | డేగ | గూబ | కాకి |
| కాకి | కోడి | నెమలి | డేగ | గూబ |
| గూబ | కాకి | కోడి | నెమలి | డేగ |
| డేగ | గూబ | కాకి | కోడి | నెమలి |
| నెమలి | డేగ | గూబ | కాకి | కోడి |

## శుక్లపక్షము రాత్రి శుక్రవార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | రాజ్య | మర | గమ | విద్ర |
|---|---|---|---|---|
| ౧౹ | ౧ | ౧౪ | ౧౹ | ౧ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |

## శుక్లపక్షము పగలు శనివార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | గమ | రాజ్య | విద్ర | మర |
|---|---|---|---|---|
| ౧౪ | ౧౹ | ౨ | ౩ | ౪ |
| నెమలి | డేగ | గూబ | కాకి | కోడి |
| కోడి | నెమలి | డేగ | డేగ | కాకి |
| కాకి | కోడి | నెమలి | గూబ | గూబ |
| గూబ | కాకి | కోడి | నెమలి | డేగ |
| డేగ | గూబ | కాకి | కోడి | నెమలి |

## శుక్లపక్షము రాత్రి శనివార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | రాజ్య | మర | గమ | నిద్ర |
|---|---|---|---|---|
| ౧। | ౧ | ౧౫ | ౧। | ౧ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |

## కృష్ణపక్షము పగలు ఆదిత్య మంగళవార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
|---|---|---|---|---|
| ౨ | ౧। | ౫ | ౪ | ౧౫ |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |

## కృష్ణపక్షము రాత్రి ఆది, మంగళవార పంచపక్షి అంతర్భాగచక్రము

| భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
|---|---|---|---|---|
| ౧౪ | ౫ | ౧౫ | ౧ | ౫ |
| డేగ | నెమలి | కోడి | కాకి | గూబ |
| గూబ | డేగ | నెమలి | కోడి | కాకి |
| కాకి | గూబ | డేగ | నెమలి | కోడి |
| కోడి | కాకి | గూబ | డేగ | నెమలి |
| నెమలి | కోడి | కాకి | గూబ | డేగ |

## కృష్ణపక్షము పగలు సోమ, శనివార పంచపక్షి అంతర్భాగచక్రము

| భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
|---|---|---|---|---|
| ౨ | ౧౧ | ౪ | ౫ | ౧౪ |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |

## కృష్ణపక్షము రాత్రి సోమ, శనివార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
|---|---|---|---|---|
| ౧౫ | ౫ | ౪ | ౧ | ౫ |
| కోడి | కాకి | గూబ | డేగ | నెమలి |
| నెమలి | కోడి | కాకి | గూబ | డేగ |
| డేగ | నెమలి | కోడి | కాకి | గూబ |
| గూబ | డేగ | నెమలి | కోడి | కాకి |
| కాకి | గూబ | డేగ | నెమలి | కోడి |

## కృష్ణపక్షము పగలు బుధవార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
|---|---|---|---|---|
| ౬ | ౧ | ౪ | ౫ | ౧౪ |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |

## కృష్ణపక్షము రాత్రి బుధవార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
|---|---|---|---|---|
| ౧౫ | ౫ | ౧౫ | ౧ | ౫ |
| గూబ | డేగ | నెమలి | కోడి | కాకి |
| కాకి | గూబ | డేగ | నెమలి | కోడి |
| కోడి | కాకి | గూబ | డేగ | నెమలి |
| నెమలి | కోడి | కాకి | గూబ | డేగ |
| డేగ | నెమలి | కోడి | కాకి | గూబ |

## కృష్ణపక్షము పగలు గురువార పంచపక్షి

## అంతర్భాగచక్రము

| భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
|---|---|---|---|---|
| ౨ | ౧। | ౪ | ౫ | ౧౪ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |

## కృష్ణపక్షము రాత్రి గురువార పంచపక్షి

### అంతర్భాగచక్రము

| భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
|---|---|---|---|---|
| ౧౫ | ౫ | ౧౫ | ౧ | ౪ |
| కాకి | గూబ | డేగ | నెమలి | కోడి |
| కోడి | కాకి | గూబ | డేగ | నెమలి |
| నెమలి | కోడి | కాకి | గూబ | డేగ |
| డేగ | నెమలి | కోడి | కాకి | గూబ |
| గూబ | డేగ | నెమలి | కోడి | కాకి |

## కృష్ణపక్షము పగలు శుక్రవార పంచపక్షి

### అంతర్భాగచక్రము

| భోజ | మర | నిద్ర | రాజ్య | గమ |
|---|---|---|---|---|
| ౬ | ౧౪ | ౪ | ౪ | ౧౪ |
| డేగ | కోడి | గూబ | నెమలి | కాకి |
| కాకి | డేగ | కోడి | గూబ | నెమలి |
| నెమలి | కాకి | డేగ | కోడి | గూబ |
| గూబ | నెమలి | కాకి | డేగ | కోడి |
| కోడి | గూబ | నెమలి | కాకి | డేగ |

## కృష్ణపక్షము రాత్రి శుక్రవార పంచపక్షి అంతర్భాగచక్రము

| భోజ | నిద్ర | గమ | మర | రాజ్య |
|---|---|---|---|---|
| ౧౫ | ౫ | ౧౫ | ౧ | ౫ |
| గూబ | నెమలి | కోడి | కాకి | డేగ |
| కాకి | డేగ | నెమలి | కోడి | గూబ |
| కోడి | గూబ | డేగ | నెమలి | కాకి |
| నెమలి | కాకి | గూబ | డేగ | కోడి |
| డేగ | కోడి | కాకి | గూబ | నెమలి |

## ప్రశ్న భావ ఫలితములు

ప్రశ్న చేయువాని పక్షి రాజ్య, భోజనకాలములందున్న మంచి ఫలితముల నిచ్చును. గమనకాలము మధ్యమ ఫలముల నిచ్చును. నిద్ర, మరణకాలము చెడ్డఫలితముల నిచ్చును. అనగా ఏ కాలమునందు ఏ విషయమునకైనను ఎదుటివాని పక్షి నిద్ర, మరణకాలములందుండి తనపక్షి భోజన, రాజ్యకాలము నందుండిన శుభఫలితములు కలుగును, లేక ఎదుటి వానిపక్షి గమనమందున్నను

కొంచెము మేలుగానుండును. తనపక్షి నిద్ర మరణకాలము లందుండగా తానుచేయ ప్రయత్నించిన కార్యము సఫలము గాదు. ఎదుటివానిపక్షి తనపక్షికి విరోధమయిన పక్షిగా నుండిన యెడల తనపక్షి మంచిస్థితిలో నున్నప్పుడును యెదుటివానిపక్షి నిద్ర మరణమునందున్నప్పుడును ప్రశ్న చేయువానికి జయము కలుగునని చెప్పవలయును.

## చింతనారూఢము

దైవజ్ఞునికడకు ప్రశ్నచేయువాడు వచ్చినపుడు వాడే దిక్కును చూచునో ఆ దిక్కును కనిపెట్టి ఆ దిక్కునందే పక్షి ఆ కాలమునందు ఎ స్థితిలోనున్నదే దానిని కనిపెట్టి ఆ పక్షికిని ప్రశ్నచేయువాడు ప్రథమమున నే యక్షరమును ఉపయోగించునో ఆ యక్షరస్వరమునకును గల పక్షికిని వైర మున్నది లేనిది తెలుసుకొని ఫలమును చెప్పుటయేగాక ప్రశ్నచేయువాని నుండి 27 నక్షత్రములలో నొక నక్షత్ర మును అడిగితెలుసుకొని పృచ్ఛకునియొక్క మనస్సు నందుండగల చింతనుచెప్పి తర్వాత పక్షిస్థితి ననుసరించి ఫలాఫలమును చెప్పవలయును. చింతనారూఢమును చెప్పునప్పుడు శుక్ల కృష్ణపక్షములను గమనింపవలయును లేనిచో ఫలము సరిపోక పోవచ్చును.

## అశ్వినీనక్షత్ర ఫలము

అశ్వినీనక్షత్రము ఉదయమైనచో వస్తువులును మనుజులును వత్తురు. తలచినకార్యము నెరవేరును. శత్రువులు మిత్రులగుదురు. శుభము కలుగును. ప్రశ్నవస్తువు పసుపు చాయపక్షికి శతృత్వములేనియెడల యెనిమిది దినములలో ఫలముకలుగును. "శతృత్వము ఉన్నయెడల" అనుచోట్ల నెల్లను ప్రశ్న అడిగెడువానియొక్క పక్షికిని, ఎదుటివాని యొక్క పక్షికిని శతృత్వ మిత్రత్వములనుగూర్చి చెప్పబడినదని తెలుసుకొనవలయును.

భోజనవేళలో శతృత్వముగానున్నచో వెలతగ్గిన వస్తువుగను, గడ్డదినుసుగను నుండును. పరులువత్తురు. ధనము వ్యయమగును. ఇతరుల సహాయము కలుగదు. మనస్సు చంచలముగా యుండును. ఈ ఫలితములు పదిహేను దినములలో కనబడును. రాజశతృత్వముగానున్నచో ధనము వ్యయమగును. లాభములేదు. రాజబంధువులతో విరోధము కలుగును. వెలలేని వస్తువుగా నుండును. ఇరువది దినములలో ఫలితము కనబడును. ప్రశ్న అడుగు వానిపక్షి భోజనదశలోయుండి యెదుటివానిపక్షి రాజ్యమేలుచూ విరోధముగానున్నచో తలచిన వస్తువు యేమియునుండదు.

ఆవస్తువు లభించదు. వ్యాధికలుగును. విరోధమువచ్చును. సఫలముకలుగదు. శతృత్వములేనిచో సకలశుభములు కలుగును. తలచిన కార్యములన్నియు సఫలమగును. ఐదుదినములలో కార్యము సఫలమగును.

## భరణీనక్షత్ర ఫలము

భరణీనక్షత్రమువచ్చినచో ప్రశ్నవస్తువు నలుపు యెరుపు రంగులు కలసినదిగయుండును. బంధువులు వత్తురు. భూలాభము కలుగును. పరదేశమునకు పోయినవారు వత్తురు. రాజప్రీతి లభించును. పుత్రలాభము కలుగును. పదిదినములలో కార్యసాఫల్యమగును.

భోజనశతృత్వముగానున్నచో ఎరుపురంగు వస్తువుగా నుండును. విలువగల వస్తువుయగును. శుభకార్యములకు విఘ్నములు కలుగును. పంటలు ఫలించవు. శాంతముగా యున్నను విరోధముతప్పదు. పోయినవారు కష్టములలో నుందురు. వేళకు భోజనములభించదు. ఎనిమిది దినములలో ఫలితముకలుగును. రాజశతృత్వ మయినచో తలచిన వస్తువు విలువలేనిదిగాయుండును. స్నేహమునకు భంగము కలుగును. తలచిన వస్తువు లభించదు. రాజ విరోధము కలుగును. పోయినవారు ఆపదల పొందుదురు. ధననష్టము. ఇరువది దినములలో ఫలితము కలుగును.

భోజనరాజవిరోధములేనిచో సకలకార్యములు సఫల మగును. ఏడుదినములలో ఫలించును. భోజనరాజశతృత్వ ముగా నున్నచో తలచిన కార్యములన్నియు విఫలమగును. తొమ్మిది దినములలో ఫలితము కనబడును.

## కృత్తికానక్షత్ర ఫలము

కృత్తికానక్షత్రమైనచో తలచిన వస్తువు నల్లనిదియు, విలువైనదియు నగును. స్త్రీసంతానప్రాప్తి కలుగును. వచ్చిన వ్యాధి తగ్గదు. రాజవిశ్వాసములేదు. పదిదినము లలో ఫలితము కనబడును.

భోజనశతృత్వముగానున్నచో తలచిన వస్తువు రాళ్లు, మట్టి మొదలైనవిగాయుండును. పోయినవారు తిరిగిరారు. విరోధము కలుగును. మనస్సు చంచలమగును. పదిహేను దినములలో ఫలితము కనబడును.

రాజశతృత్వముగానున్నచో తలచిన వస్తువు బొగ్గులు బూడిదగాయుండును. పోయినవారు రారు. తలచినవస్తువు లభించదు. విచారము కలుగును. ఎనిమిదిదినములలో తెలియవచ్చును.

భోజనరాజ్య విరోధముగానున్నచో తలచిన వస్తువు బంగారు ఛాయగల వస్తువుగా యుండును. శుభకార్యము

విఘ్నమగును. తలచిన కార్యములన్నియు చెడిపోవును. మరణము సంభవించును. ఐదుదినములలో ఫలితము కనబడును.

భోజనరాజ్యవిరోధముగాలేనిచో తలచినవస్తువు నల్లగను విలువగలదిగను యుండును. మనస్సు చంచలముగా యుండును. మొదటస్నేహముగాయుండి తరువాత శత్రువు లగుదురు. అయిదుదినములలో ఫలితము కనబడును.

## రోహిణీ నక్షత్ర ఫలము

రోహిణీనక్షత్రమయినచో తలచినవస్తువు తెల్లనిదిగను పుష్పములుగను యుండును. వివాహము జరుగును. పోయినవారు వత్తురు. పోయినవస్తువులు లభించును. ఏడు దినములలో తలచిన కార్యములన్నియు సఫలమగును.

భోజనశతృత్వముగానున్నచో తలచినవస్తువు మలినమైన తెలుపురంగు కలిగియుండును. పోయినసొమ్ము రాదు. శుభ కార్యములు జరుగును. స్త్రీసంతానము కలుగును. భయములేదు. సంతోషము కలుగదు.

రాజ్యవిరోధముగానున్నచో తలచిన వస్తువు నలుపు తెలుపుగలది యగును. విరోధము కలుగును. తలచిన కార్యమేదియు జరుగదు.

68,415

భోజనరాజ్యవిరోధముగానున్నచో తలచినవస్తువు నలుపు రంగుగా యుండును లేదా పొడుముగా యుండును. వ్యాధితగ్గదు. శత్రువులు జయము పొందుదురు.

భోజనరాజ్యవిరోధముగా లేనిచో తలచినవస్తువు తెలుపు రంగుగలదియు, విలువగలదిగను యుండును. దూరదేశ మేగినవారు వత్తురు. తలచిన కార్యములన్నియు సఫల మగును. ఏడుదినములలో ఫలితము కనబడును.

## మృగశిరానక్షత్రఫలము

మృగశిరనక్షత్రమయినచో .తలచిన వస్తువు పచ్చగా యుండును. పోయినవారు ఆపదలలో మునిగి చని పోవుదురు.

భోజన విరోధమైనచో ఫలితము శూన్యముగనుండును. పది దినములలో చెడుపు సంభవించును.

రాజ్యవిరోధముగానున్నచో జయము కలుగదు. ధన నష్టము కలుగును. దూతలవలన వృత్తాంతము తెలియ వచ్చును.

భోజనరాజ్యవిరోధములేనిచో చంచలము లన్నియు నిర్వర్తియై పది దినములలో తలచిన కార్యము లన్నియు ఫలించును.

## ఆర్ద్రానక్షత్ర ఫలము

ఆర్ద్రానక్షత్రమైనచో తలచిన వస్తువు నీలవర్ణముగా యుండును. పోయినవస్తువులు లభించును.

భోజనశత్రుత్వముగానున్నచో పోయినవారురారు. రాజ్య విరోధముగా నున్నచో ధనము వ్యమమగును. మరణము సంభవించును.

భోజనరాజ్యవిరోధములేనిచో తలచినకార్యములన్నియు నెరవేరును. శుభకార్యములు జరుగును. ప్రయాణమువలన శుభము కలుగును.

## పునర్వసునక్షత్ర ఫలము

పునర్వసునక్షత్రమైనచో తలచినవస్తువు ఎరుపురంగు కలిగి యుండును. పోయినవారు వత్తురు. శుభకార్యములు జరుగును. భోజనవిరోధముగానున్నచో ఫలితములేదు. పాతికభాగము ఫలముతగ్గును. రాజ్యవిరోధముగానున్నచో లాభములేదు. నష్టము సంభవించును.

భోజనరాజ్యవిరోధములు లేనిచో తలచిన కార్యము లన్నియు సఫలమగును. శుభము కలుగును. ఇరువది దినములలో ఫలితము కలుగును.

## పుష్యమీనక్షత్ర ఫలము

పుష్యమీనక్షత్రమయినచో తలచినవస్తువు నలుపుతో గూడిన తెలుపుగా యుండును. పోయినసొమ్ము లభించదు. భోజనవిరోధముగానున్నచో కష్టములు కలుగును. రాజ్య విరోధముగానున్నచో మోసము కలుగును. విచారము కలుగును.

భోజనరాజ్యవిరోధములు లేనిచో తస్కరింపబడిన వస్తువులు సగము లభించును. పంటలు ఫలించును. వివాహము జరుగును. శ్రమకలుగును. శతృత్వముగాని, స్నేహముగాని చాలదినములు నిలువదు. దేశాంతర మేగిన వారు త్వరలో వత్తురు. వచ్చినచో వస్తునష్టమును, విరోధమును కలుగును. అయిదు దినములలో ఫలితము కనబడును.

## ఆశ్లేషానక్షత్ర ఫలము

ఆశ్లేషానక్షత్రమయినచో తలచినవస్తువు మిశ్రమ తెలుపు గలిగియుండును. కలహము సంభవించును. మృత్యు భయము కలుగును. వ్యాధితోనున్నవారు జీవింపరు. శుభ కార్యములకు విఘ్నములు కలుగును. తలచినకార్యము కొనసాగదు. భోజన రాజ్యశతృత్వముగా నున్నచో విశేష ఆపదలు సంభవించును.

భోజనరాజ్యవిరోధములు లేనిచో తలచినకార్యము కొంత వరకు జయము కలుగును. పంటలు ఫలించును. వివాహము చేసినచో ఆ స్త్రీ కాపురముచేయదు. తలచిన కార్యములన్నియు విఘ్నమగును. ఇరువది దినములలో ఫలితము కనబడును.

## మఖానక్షత్ర ఫలము

మఖానక్షత్రమయినచో తలచిన వస్తువు కుంకుమరంగు కలిగి యుండును. పోయినసొమ్ము వచ్చును. పోయినవారు వత్తురు. తలచిన శుభకార్యములు జరుగును. భోజన, రాజ్యవిరోధము లుండరాదు.

భోజనరాజ్య విరోధములు లేనిచో తలచిన వస్తువు లభించును. పోయినవారు సుఖముగా నుందురు. శుభ కార్యము జరుగును. పదిదినములలో ఫలితము కనబడును.

## పూర్వఫల్గునీనక్షత్ర ఫలము

పూర్వఫల్గునీ నక్షత్రమైనచో తలచినవస్తువు ఆకుపచ్చ రంగుకలిగి యుండును. పోయినవారు రారు. వివాహము జరుగదు. వస్తువు లభించదు. బంధుత్వము లభించదు. భోజనవిరోధముగా నున్నచో ఏ కార్యము జరుగనేరదు. రాజ్యవిరొధముగానున్నచో తలచిన వస్తువు లభించదు.

భోజన రాజ్యవిరోధములేనిచో తలచినకార్యములలో కొన్ని నెరవేరును. వివాహము మొదలగు శుభకార్యములు జరుగవు. ముప్పది దినములలో ఫలితము కనబడును.

## ఉత్తరఫల్గునీనక్షత్ర ఫలము

ఉత్తరఫల్గునీనక్షత్ర మయినచో తలచినవస్తువు నలుపు, ఎరుపురంగులు కలసినదిగా నుండును. పోబీజముగా యుండును. పోయినసొమ్ము లభించును. స్నేహితులు వత్తురు. శత్రువులు మిత్రులగుదురు. సంబంధము కలుగును. భోజనవిరోధముగా నుండరాదు. రాజ్య విరోధముగా నున్నచో చంచలమువలన చెడిపోవును.

భోజన రాజ్య శత్రుత్వము లేకున్నచో పోయినసొమ్ము స్నేహితులవల్ల లభించును. దేశాంతర మేగినవారికి ధనము వ్యయమగును. భంగముకలుగును. తలచినకార్యములు కొనసాగవు. పదునైదుదినములలో ఫలితములు కనబడును.

## హస్తానక్షత్ర ఫలము

హస్తానక్షత్రమయినచో పోయినవస్తువు వివిధరంగులు కలిసినదిగ నుండును. దేశాంతర మేగినవారు వివాహము చేసుకొనివత్తురు. భోజనవిరోధముగా నున్నచో పోయిన ధనము తిరిగి లభించదు. రాజ్య విరోధముగా నున్నచో

కార్యభంగము కలుగును. భోజన రాజ్య విరోధములు లేనిచో పోయినసొమ్ము వచ్చును. పోయినవారు క్షేమముగా నుండరు. మనస్సు చంచలముగా నుండును. ముప్పది యైదు దినములలో ఫలితములు కనబడును.

## చిత్తానక్షత్ర ఫలము

చిత్తానక్షత్రమయినచో తలచిన వస్తువు యెరుపు, తెలుపు, పసుపురంగులు కలసినదిగా నుండును. పోయిన సొమ్ము లభించదు. శుభము కలుగదు.

భోజనరాజ్య విరోధములుగానున్నచో ప్రాణధనభయము, భోజన రాజ్య విరోధములు లేనిచో భయమేమియు లేదు. అయితే యే కార్యము సఫలము కానేరదు. నలుబది దినములలో ఫలితము కనబడును.

## స్వాతీనక్షత్ర ఫలము

స్వాతీనక్షత్రమైనచో తలచినవస్తువు బంగారముగా యుండును. పోయినవారు వత్తురు. వివాహము జరుగును, పుత్రసంతానము కలుగును. తలచిన కార్యములన్నియు నెరవేరును. భోజన రాజ్యవిరోధములున్నచో సఫలము కానేరదు. విరోధములులేనిచో సకలకార్యములు నెరవేరును. పదిదినములలో ఫలితములు కనబడును.

## విశాఖనక్షత్ర ఫలము

విశాఖనక్షత్రమయినచో తలచిన వస్తువు చేదుకలదిగా యుండును. శుభకార్యములు జరుగవు. పోయినవారు త్వరలోరారు. భోజనవిరోధములేనిచో ఒకానొక సమయమున కార్యము ఫలించును. రాజ్యవిరోధములేనిచో మేలు కలుగదు. విరోధములు లేకపోయినను వ్యాధితోనున్న వారు జీవించుట కష్టము. అందరును విరోధులగుదురు. అయిదు దినములలో ఫలితములు కనబడును.

## అనూరాధానక్షత్ర ఫలము

అనూరాధా నక్షత్రమయినచో తలచిన వస్తువు వెండిది యగును. భోజన శత్రుత్వముగా నున్నచో మేలైన వెండిదిగా యుండదు. భోజన రాజ్యవిరోధముగా నున్నచో స్ఫటికము లేక గాజు వస్తువులుగా నుండును. భోజన రాజ్యవిరోధము లేకున్నచో వెండియని నెరుంగవలయును. మరియు శుభకార్యము చేకూరును. పోయినవారు సుఖముగా వత్తురు. తలచినప్రకారము కార్యములు సఫలమగును. ముప్పది దినములలో ఫలితములు కనబడును.

## జ్యేష్ఠానక్షత్ర ఫలము

జ్యేష్ఠానక్షత్రమయినచో తలచిన వస్తువు ఇత్తడియనియు లేక తాళక గంధకమనియు, భోజనవిరోధముగా నున్నచో అభ్రకమనియు, భోజన రాజ్యవిరోధముగానున్నచో పసుపు రంగుగల లోహమనియు, భోజనరాజ్యవిరోధము లేక యుండినకూడా సౌఖ్యములేదు. పోయినవస్తువు రానేరదు. ఎనిమిది దినములలో ఫలితములు కనబడును.

## మూలానక్షత్ర ఫలము

మూలానక్షత్రముయినచో తలచినది భూమిగా యుండును. భోజన విరోధముగా నున్నచో పశువులు, మేకలుగాను, రాజ్యవిరోధముగానున్నచో స్వల్పలాభము కలదిగా యుండును. వస్తువులు లభించును. శుభకార్యములు జరుగును. రాజవిశ్వాసము కలుగును. శుభవార్త వచ్చును. పుత్రసంతానము కలుగును. ఇరువదియైదు దినములలో ఫలితములు కనబడును.

## పూర్వాషాఢనక్షత్ర ఫలము

పూర్వాషాఢ నక్షత్రమయినచో తలచిన వస్తువు రాయిగాను, మన్నుగాను యుండును. భోజన విరోధ మయినచో బూడిద మొదలగునవిగానుండును. రాజ్యవిరోధ

మయినచో పక్షి ఈకలుగా నుండును. భోజన రాజ్య విరోధములు లేకున్నచో ఆకులు అలుమలుగా నుండును. మరియు చింతించిన కార్యము నెరవేరదు. ఏకార్యము చేసినను కీడుమూడును. పోయిన వారురారు. సర్పభయము కలుగును. నలుబది యెనిమిది దినములలో ఫలితము కనబడును.

## ఉత్తరాషాఢనక్షత్ర ఫలము

ఉత్తరాషాఢనక్షత్రమయినచో తలచినవస్తువు ఏమియు నుండదు. భోజన రాజ్యవిరోధములుగానున్నను, లేకున్నను మనస్సును శోధింపవలయునని అడిగిన ప్రశ్నయేగాని వేరుగాదు.

## శ్రవణనక్షత్ర ఫలము

శ్రవణనక్షత్రమయినచో తలచినవస్తువు, ధాన్యమును గడ్డియునని తెలియవలయును. భోజన రాజ్యవిరోధములుగా నున్నచో పైవస్తువులతో సంబంధించినవిగావు. విరోధములు లేనిచో, యింకను మంచివస్తువులుగా చెప్పవలయును. మరియు శుభకార్యములు జరుగును. తలచిన కార్యములు నెరవేరును. చోరులవలన నష్టము కలుగును. దేశాంతరము పోయినవారురారు. శత్రువులు

మిత్రులగుదురు. గొప్ప వారితో బంధుత్వము కలుగును. ఇరువది దినములలో ఫలితములు కనబడును.

## ధనిష్ఠానక్షత్ర ఫలము

ధనిష్ఠానక్షత్రమయినచో తలచినకార్యములు నెరవేరును. భోజన విరోధమయినచో కొంచెము ఆలస్యము, రాజ విరోధమయినచో చాల ఆలస్యము, భోజన రాజ్య విరోధములు లేనిచో శుభము కలుగును. పోయినవస్తువులు లభించును. ఇతరుల సహాయమువలన శుభము కలుగును. ముప్పది దినములలో ఫలితము కనబడును.

## శతభిషనక్షత్ర ఫలము

శతభిషనక్షత్రమయినచో తలచినవస్తువులు పైరు పంటలుగా నుండును. భోజన రాజ్యవిరోధముగా నున్నచో పైవస్తువులతో సంబంధించిన తక్కువ వస్తువులుగా యుండును. భోజన రాజ్యవిరోధములు లేనిచో విశేష లాభము కలుగదు. చంచలము కలుగదు. వ్యాధివలన బాధకలుగును. ముప్పదియైదు దినములలో ఫలితములు కనబడును.

## పూర్వాభాద్ర నక్షత్ర ఫలము

పూర్వాభాద్రనక్షత్రమయినచో తలచినది క్రిమికీటకాదులుగా నుండును. భోజవిరోధమయినచో చిన్నపురుగులుగను, రాజ్యవిరోధమయినచో, విషజంతువులుగను, భోజన రాజ్యవిరోధములు లేనిచో సాధారణక్రియలుగను, లాభము తక్కువగను, వ్యయమధికముగ నుండును. వ్యాజ్యముల యందు జయము కలుగదు. సొమ్ము చోరుల పాలగును. నెలదినములలో ఫలితములు కనబడును.

## ఉత్తరాభాద్ర నక్షత్ర ఫలము

ఉత్తరాభాద్ర నక్షత్రమయినచో తలచినవస్తువు ప్రకాశ వంతముగానున్న పచ్చయగును. భోజనరాజ్య విరోధము లయినచో మడ్డిపచ్చయగును. భోజనరాజ్య శత్రుత్వములు లేనిచో బంధువిరోధము, ధననష్టము, చోరభయము, మరణము కలుగును. నలుబది దినములలో ఫలితములు కనబడును.

## రేవతీనక్షత్ర ఫలము

రేవతీనక్షత్రమయినచో తలచిన వస్తువు ముత్యపు వర్ణముగ నుండును. భోజనవిరోధమయినచో స్వల్ప రత్నములుగ యుండును. రాజ్యవిరోధమయినచో విశేష

మయినదిగా యుండదని చెప్పవలయును. భోజన రాజ్యవిరోధములు లేనిచో లాభము కలుగును. పోయినవస్తువులు లభించును. దేశాంతర మేగినవారు తిరిగివత్తురు. కవలపిల్లలు కలుగుదురు. తలచిన కార్యము సులభముగ నెరవేరును. పదునెనిమిది దినములలో ఫలితములు కనబడును.

# వివిధ ప్రశ్నలు

## రోగ ప్రశ్న

స్త్రీకిగాని పురుషునకుగాని రోగము ప్రారంభమగు కాలమున తనయొక్క పక్షి యేస్థితియందుండునో దానిని తెలుసుకొని ప్రశ్న ఫలములు చూచుకొనవలయును. రోగము ప్రారంభమైన పక్షము దినము ఘడియలు వీటిని తెలుసుకొనిన ప్రశ్న చెప్పుట సులభము.

భోజనకాలమున రోగము ప్రారంభమైనచో పదునైదు దినములలో రోగము తగ్గును. శాంతి:- వినాయక పూజ.

గమనకాలమున రోగము ప్రారంభమైనచో ఒకనెలలో కష్టముమీద రోగము తగ్గును. శాంతి:- రుద్ర పూజ.

రాజ్యకాలమున రోగము సంభవించిన యెనిమిది దినములలో వ్యాధి తగ్గును. శాంతి:- అశ్వత్థ ప్రదక్షిణము.

నిద్రకాలమున రోగము సంభవించిన మూడునెలలలో మిగుల కష్టముమీద వ్యాధితగ్గును. శాంతి:- కాళికా పూజ.

మరణకాలమున సంభవించిన ఆరునెలలలో నివర్తి యగును. అయినను బ్రదుకుటదుర్లభము. శాంతి:- శనిపూజ.

శాంతులుమాత్రము శాస్త్రోక్తముగ చేయవలయును.

## యాత్ర ప్రశ్న

భోజనకాలమునందు ప్రయాణము చేసినచో పోయిన కార్యము నెరవేరును, శత్రువులు మిత్రులగుదురు, విచార ముండదు. ఎదుటివాని పక్షి రాజ్యమందుండి శత్రువుగా నున్నచో యేకార్యమును నెరవేరదు. ఇవి అన్నియు నిగ్రహించ వలయును.

గమనకాలమున ప్రయాణము చేయరాదు. ఎదుటివాని పక్షి రాజ్యమందుండి మిత్రత్వము కలిగియున్నచో మేలు కలుగును.

రాజ్యకాలమున ప్రయాణముచేయుట వలన సకలకార్య ములు నెరవేరును. శుభకార్యములు జరుగును.

నిద్రకాలమున ప్రయాణముచేసినచో ఫలము శూన్యము గానుండును. విరోధము కలుగును. మరణకాలమున ప్రయాణము చేసినచో ప్రాణభయము కలుగును.

## శుభాశుభ ప్రశ్న

భోజన రాజ్యకాలములయందు గృహము, మఠము మొదలగునవి నిర్మించుటకును, భూములు తీయుటకును, వ్యవసాయమునకును, పశువులు మొదలగునవి కొనుటకును, వ్యాపారము చేయుటకును, సేవకులను ఏర్పాటు చేయుటకును మంచిది. మిగిలిన విషయములకు నిద్రా మరణములు నష్టమును కలుగజేయును.

## జయాపజయ ప్రశ్న

తనపక్షి భోజకానమునగాని రాజ్యకాలమునగానియుండి ఎదుటివాని పక్షి నిద్రామరణకాలములలో నుండిన వానికి తప్పక అపజయము కలుగును. తనపక్షికిని యెదుటివాని పక్షికిని శత్రుత్వమైనచో జయాపజయము లుండవు. ఎదుటివాని పక్షి గమన మందుండినను అపజయమే కలుగును. కోడి, గుఱ్ఱము, మేక మొదలగు పందెములకు కూడ పైవిధముగనే చూడవలయును.

## విశేష ప్రశ్న

భోజన - గమన - రాజ్యకాలములయందు యే ప్రశ్న అడిగినను ఆ విధముగనే అన్ని కార్యములు నెరవేరునని చెప్పవలయును.

మరియు వ్యాధి కుదరదా? పోయినవారు రారా? మరణించిరా? అనిఅడిగినచో రోగము తగ్గుననియు, పోయిన వారు వత్తురనియు, మరణించలేదనియు చెప్పవలయును.

నిద్రామరణ కాలములయందు శుభప్రశ్న అడిగినను యేదియు సఫలము కానేరదని చెప్పవలయును.

## కాలనిరూపణ

| | | | |
|---|---|---|---|
| డేగపైయడిగిన | 2 ఝాములు | 2 దినములు | 2 నెలలకు |
| గూబపైయడిగిన | 3 " | 3 " | 3 " |
| వాయసముపై " | 4 " | 4 " | 4 " |
| కుక్కుటముపై " | 5 " | 5 " | 5 " |
| నెమలిపై " | 6 " | 6 " | 6 " |

కార్యమగునని చెప్పవలయును.

## సంతాన ప్రశ్న

భోజనరాజ్యకాలములందు ప్రశ్న వేసిన పుత్రులు కలుగుదురనియు, గమనమందు ప్రశ్నవేసిన ఆలస్య మగుననియు వాక్పక్షి దిక్పక్షి రెండును గమన మందున్నచో పుత్రులు కలుగరనియు చెప్పవలయును.

## వివాహ ప్రశ్న

కన్యకనుచూచుటకై ప్రశ్నయడిగిన దిక్కులననుసరించి ఫలితములు చెప్పవలయును.

ఇంద్రదిక్కునుండి అడిగినవరుడు శ్యామలాంగుడుగ నుండును. స్త్రీ సౌందర్యవతిగను గుణవతిగ నుండును. చంచలస్వభావముకలదై, చిత్రవర్ణ చీరయం దాశగలదై, పుల్లదనమున అభీష్టముకలదై, ఉంగరములు తిరిగిన వెంట్రుకలు కలిగి యుండును. అయిదుగురు పుత్రులను బడయకల్గును.

అగ్నిదిక్కునుండి యడిగిన మంచిముక్కుగలిగి, ఎరుపు రంగుకలిగి, సౌందర్యవతిగ నుండును. బీదలయందు, భక్తుల యందు ఆదరణ స్వభావము కలిగియుండును. మృదువుగ మాటలాడును. తెలుపురంగుగల బట్టలయందు ప్రీతి కలిగియుండును. తలవెంట్రుకలు దట్టముగా యుండును. ఎనమండ్రుగురు పుత్రులు కలుగుదురు.

దక్షిణదిక్కునుండి యడిగిన వరుడు చామనచాయ రంగుగలవాడగును. స్త్రీ కోపస్వభావముకలదై, ఎరుపు రంగు వస్తువులయందు ప్రీతిగలదై, పొట్టివెంట్రుకలను కలిగియుండును. ముగ్గురుభర్తలు కలిగినదియు, ముగ్గురు బిడ్డలను బడయునదియు నగును.

నైఋతిదిక్కునుండి నడిగిన హీనస్వరము కలదిగను, అంగవికారము కలదిగనుండును. మొదట స్త్రీ సంతాన ప్రాప్తి కలుగును.

వరుణదిక్కునుండి నడిగిన ఎఱ్ఱనిశరీరఛాయ కలదిగను, పతిభక్తి కలదిగనుండును. మరియు ఎడమతొడయందు పుట్టుమచ్చ కలిగియుండును. కఠినహృదయురాలగును. మొదట పురుషసంతాన ప్రాప్తికలుగును.

వాయవ్యదిక్కునుండి యడిగిన, వరుడు శ్యామలవర్ణము గలవాడగను. స్త్రీకికుడితొడయందు పుట్టుమచ్చయుండును. పురుషునియందు విశ్వాసముకలిగియుండును. చంచల నేత్రములు కలదిగయుండును.

ఉత్తరదిక్కున నిలువబడి యడిగిన ఎరుపురంగు శరీరము కలదిగ యుండును. పతివ్రత యగును. భాగ్యవంతురాలై సకలాభరణభూషితురాలగును. నలుగురు సంతానము కలుగుదురు.

ఈశాన్యమున నిలువబడి యడిగినచో మంచి అవయవములు కలదియు, సాహసవంతురాలును, యెనమండుగురు పుత్రసంతానము కలదియునగును.

శ్రీశ్రీశ్రీ పంచపక్షి శాస్త్రము సమాప్తము

****

---

చెన్నపురి: వావిళ్ల రామస్వామి శాస్త్రులు అండ్ సన్స్ వారి
"వావిళ్ల" ప్రెస్సున ముద్రితము

# వాత్స్యాయన కామ సూత్రములు

రచయిత: శ్రీయుత వడ్డాది వీరరాజు

వాత్స్యాయనుని కామసూత్రములు లోక ప్రసిద్ధములు. ఈ కామసూత్రములను యితర దేశములవారుకూడ వారివారి భాషలలోకి తర్జుమా చేసుకొని, యిందలి విశేషములను గ్రహించి సౌఖ్యమును, ఆరోగ్యమును పొందుచున్నారు. కామ శాస్త్ర గ్రంథములు ఆరువందలకుపైగా కలవనియు, అవి జర్మనీదేశమున సురక్షితములై యున్నవనియు కీ|| శే|| ఆంధ్ర రత్న దుగ్గిరాలగోపాలకృష్ణయ్యగారు వ్రాసిరి. ఇందలి విషయ ములు యువకుల హృదయములను ఆనందమయడోలికల నూగించి తేలించును. అసాధ్యస్త్రీలను వశీకరణ చేసుకొను మార్గములు - స్త్రీలకళాస్థానములు - స్త్రీలకు కామో ద్రేకము కలిగించుటకు చేయవలసినపనులు - ఆలింగన, చుంబన, దంతక్షత, నఖక్షతాదులచే స్త్రీలను పరితృప్తి నొందించు రీతులు - రతివిధానములు - సంభోగమర్మములు- వివిధదేశస్త్రీల అలవాట్లు మొదలగు విషయములు ఎన్నియో కలవు. దీనిని కామశాస్త్రబోధిని అని చెప్పవచ్చును. యువతీయువకులు తప్పక చదువవలసిన గ్రంథము.

ధర: రూ. 40.00 పోస్టేజీప్రత్యేకము.

# శ్రీపతి

## జ్యోతిశ్శాస్త్రరత్నము - గణితక్రమబోధిని

శ్రీ సూర్యదేవయజ్వ విరచిత సంస్కృత వ్యాఖ్యాన మరియు శ్రీకొమాండూరు నృహింహాచార్య ఆంధ్ర తాత్పర్యో దాహరణసహిత జ్యోతిషగ్రంథము.

బృహజ్జాతకాదులగు అనేక జ్యోతిష గ్రంథములలో జాతక ఫలములు మాత్రమే చెప్పబడియున్నది. ఆ ఫలములన్నియు గ్రహభావాదులయొక్క బలాబల శుభాశుభత్వములమీద ఆధార పడియున్నది. ఏ గ్రంథమునందును గ్రహముల యొక్కయు, తన్వాది భావముల యొక్కయు బలాబలములను, శుభా శుభత్వములను తెలిసికొనుటకు గణిత క్రమము చెప్ప బడకుండుటచే అవి చక్కగా తెలియకపోవుటచే సరియైన ఫలితములను చెప్పుటలో యిబ్బంది కలుగుచున్నది., ఈ యిబ్బందిని నివారించుటలో శ్రీపతి అను గ్రంథము మిక్కిలి ఉపయోగకరముగా నుండును. జ్యోతిషాభ్యాసనాపరులు, జ్యోతిష పండితులు చదివి ఆచరించుటకు ఉపయోగపడునట్టిది యీ ఉత్తమ గ్రంథము.

ధర: రూ.50.00 పోస్టేజీ ప్రత్యేకము.

# మెస్మరిజం అను ( అదృష్ట రాజము)

## సమ్మోహన విద్య ఆత్మశక్తి ప్రభావము

## మెస్మరిజం - హిప్నోటిజం - స్పిరిట్యుయాలిజం

### రచయిత: శ్రీ దామరాజు శివరామయ్య

ఇతరుల మనస్సునందున్న విషయములను వారి నడుగకయే తెలుసుకొని చెప్పుట. ఇందు ఇంద్రజాల, మహేంద్రజాలాది విద్యలు - వశీకరణ యోగములు, భూత భవిష్యద్వర్తమానములు తెలుసుకొనుట - దివ్యజ్ఞానము- ఆత్మ శక్తి సంపాదించు విధానములు - యోగాభ్యాసము- మన పూర్వాచారములందలి మర్మములు మొదలగు అనేక విషయములు కలవు. ఈ విద్య నభ్యసించినవారికి అసాధ్యమైన పని ఏదియు నుండదు. మన మహర్షులందరు యీ విద్యను ముఖ్యముగ అవలంబించి విశేషశక్తిసంపన్నులుగ నుండెడి వారు.

పూర్వము భోజుడు మొదలగు మహారాజుల కాలములో ఈ విద్య విశేషవ్యాప్తియందుండెడిది.

అట్టి మహా పవిత్రమైన, పరమరహస్యమగు యీవిద్యకు "మెస్మరిజం" అని ఇంగ్లీషు పేరుయెందుకు వాడుకలోనున్నదో యీ గ్రంథమున తెలుపబడెను. అభ్యాసనా విధానములు విక్కిలి సులభము.

ధర: రూ. 20.00 పోస్టేజీ ప్రత్యేకము.

# వావిళ్ల హస్తరేఖా శాస్త్రము

## జ్యోతిషపండితులచే కొనియాడబడిన సాముద్రిక గ్రంథము

### రచయిత: జ్యోతిషవిశారద వడ్డాది వీర్రాజు సిద్ధాంతి.

అరచేతి యందలి రేఖలు దైవకల్పితములేగాని వేరుకాదు. వెల తక్కువ ఫల మధిక మన్నట్లు యీ గ్రంథమును చదివినచో జ్యోతిష్కుల అవసరము లేకుండగనే మీ హస్తమునందలి రేఖలనుబట్టి మీ భవిష్యత్తును మీరే సులభముగ తెలుసుకొన వచ్చును. ఇతరులకు కూడ చూచి చెప్పవచ్చును. ఇట్టి గ్రంథము యిదివరలో వెలువడియుండలేదు. ఏ రేఖ ఎక్కడ నున్నదో ఏ ఫలితము కలుగజేయునో తెలుపును. అరచేతి యందుండు సమస్తరేఖలకు ఫలితములు తెలుపఁబడినది.

ధనము, ఆయుర్దాయము, యోగకాలములు, సంతానము, లాటరీ, భూగృహసంపాదన మొదలగు సమస్తవిషయములు సులభముగ తెలుసుకొనువిధానములు వ్రాయబడినది. ప్రతివారు చదువ తగినది. ఉదాహరణలకు చిత్రపటములు కలవు.

ధర: రూ.24.00 పోస్టేజీ ప్రత్యేకము.

## సకల శుభఫల అదృష్టదీపిక

రచయిత : దామరాజు శివరామయ్య

మానవులకు కష్టములు తప్పవు. కష్టములు సంభవించినప్పుడు తమ భవిష్యత్తు ఎట్లున్నదో యీ గ్రంథముద్వారా తెలుసుకొనవచ్చును. గోచారఫలములు తెలుసుకొను విధానము, గృహవాస్తు, ప్రశ్నఫలములు చెప్పుట, తారాబల-చంద్రబలములు, గ్రహశాంతులు, ప్రయాణమునకు ఉపయుక్త తిథి, వార, నక్షత్రాదులను తెలుసుకొనుటతోబాటు శకున, స్వప్నఫలములు, పంచపక్షి శ్రీరామప్రశ్న, కోర్టువ్యవహారములు, ఆరోగ్యము, వివాహము, ఉద్యోగము, ఆయుర్దాయము మున్నగు సమస్త విషయములు యీ గ్రంథముద్వారా తెలుసుకొనవచ్చును. ప్రతి ఇంట తప్పక వుండవలసిన గ్రంథము.

ధర రూ. 24/- పోస్టేజీ ప్రత్యేకము

## మెస్మరిజం - సమ్మోహనవిద్య

రచయిత : దామరాజు శివరామయ్య

ఇతరుల మనస్సునందున్న విషయములను వారిని అడుగకయే యీ గ్రంథము ద్వారా తెలుసుకొని చెప్పవచ్చును. ఇందు ఇంద్రజాల మహేంద్రజాలాది విద్యలు, వశీకరణ యోగములు, భూత భవిష్యద్వర్తమానములను తెలుసుకొనుట, దివ్యజ్ఞాన, ఆత్మశక్తులను సంపాదించు విధానములు, యోగాభ్యాసము, మన పూర్వాచారములందలి మర్మములు మున్నగు అనేక [illegible] అభ్యాసనా విధానములు మిక్కిలి సులభము[illegible]

ధర రూ. 24/- పోస్టేజీ ప్రత్యేకము

## మా పునర్ముద్రణలు

| | |
|---|---|
| ముహూర్తదర్పణము | 32.00 |
| జాతక చంద్రిక | 24.00 |
| మెస్మరిజం | 24.00 |
| హోరారత్నమాలా | 12.00 |
| కేరళప్రశ్నము | 12.00 |
| సాముద్రిక శాస్త్రము | 12.00 |
| మయవాస్తువు | 5.00 |
| అరూఢరత్నసిద్ధాంజనము | 12.00 |
| సకలశుభఫల అదృష్ట దీపిక | 24.00 |
| సనత్కుమార గృహవాస్తువు | 5.00 |
| పాణిగ్రహణము | 12.00 |
| వాస్తు సర్వస్వము | 10.00 |
| పుట్టుమచ్చల శాస్త్రము | 12.00 |
| బృహద్యోగరత్నాకరము | 12.00 |
| కృష్ణ వాస్తుశాస్త్రము | 24.00 |
| వాత్స్యాయన కామసూత్రములు | 40.00 |
| శ్రీపతి- జ్యోతిషశాస్త్ర రత్నము | 50.00 |
| సంఖ్యాశాస్త్రము | 24.00 |
| యాజుషపూర్వ ప్రయోగచంద్రిక | 120.00 |
| ఋగ్వేదప్రయోగాదర్శము | 60.00 |
| గరుడపురాణము ( తాత్పర్యముతో) | 60.00 |
| శ్రీవిష్ణుసహస్రనామము ( మూలము) | 4.00 |
| శ్రీవిష్ణుసహస్రనామము నామావళితో | 8.00 |
| శ్రీవిష్ణుసహస్రనామము ( శంకరభాష్యము) | 50.00 |

| | |
|---|---|
| హనుమాన్ చాలీసా | 3.00 |
| మహాన్యాసమ్ | 20.00 |
| శ్రీమచ్చణ్డికాసప్తశతీస్తోత్రము | 20.00 |
| శ్రీలక్ష్మీనారాయణ హృదయము | 5.00 |
| శ్రీలక్ష్మీనృసింహస్తోత్రము | 3.00 |
| రామాయణ సారసంగ్రహము | 6.00 |
| చతుర్దశ మంజరికాస్తోత్రము | 6.00 |
| య. సంధ్యావందనము ( టీకతో) | 20.00 |
| ( మూలం) | 8.00 |
| నవగ్రహ స్తోత్రము | 15.00 |
| పార్థివలింగపూజ | 3.00 |
| బ్రహ్మయజ్ఞము | 3.00 |
| శ్రీవేంకటేశ్వర వైభవము | 2.00 |
| అమావాస్యతర్పణము | 3.00 |
| శ్రీసూర్యనమస్కారం | 3.00 |
| శ్రీశివసహస్రనామస్తోత్రమ్ | 6.00 |
| యజుర్వేదఆబ్దికమన్త్రములు | 20.00 |
| ఆంధ్ర ద్రావిడ సన్ధ్యావన్దనమ్ | 5.00 |
| శ్రీరుద్ర నమక చమకము | 8.00 |
| యజుర్వేద పంచసూక్తం | 5.00 |
| శివకవచం | 4.00 |
| ద్వాదశోపనిషత్తులు, వచనము | 120.00 |
| గీతగోవిందకావ్యము | 50.00 |
| శ్రీకృష్ణలీలా తరంగిణి | 75.00 |
| అల్లసాని పెద్దన మనుచరిత్రము | 150.00 |